50 టీఎంసీలతో వద్దన్నా..

బీఆర్ఎస్ వినలేదు

- ఘోష్ కమిటీ విచారణ కొనసాగుతోంది
- 'గూడు చెదిరిన దృశ్యం' సంపుటిలో నిర్వాసితుల గోసను కళ్లకు కట్టారు : ఎమ్మెల్సీ కోదండరాం

6లో

ఎమ్మెల్సీ ఎన్నికలకోడ్

పకడ్బందీగా అమలు చేయాలి

- వచ్చే నెల 3న నోటిఫికేషన్ విడుదల
- మెదక్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్‌రాజ్



టెలీకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

మెదక్ అర్బన్, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌ను పకడ్బందీగా అమలు చేయాలని మెదక్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్‌రాజ్ అధికారులకు సూచించారు. కలెక్టరేట్ కార్యాలయం నుంచి గురువారం ఆయన ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల షెడ్యుల్ ప్రకటించినప్పటి నుంచి ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నియనిబంధనలు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. కోడ్‌ను ఉల్లంఘిస్తే ప్రకారం చర్యలు ఉంటాయని తెలిపారు. ఫిబ్రవరి 3న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలవుతుందన్నారు. నామినేషన్లు సమర్పించడానికి చివరి గడువు 10 వరకు ఉంటుందని తెలిపారు. 11న పరిశీలన, ఉపసంహరించుకునుందుకు 13 వరకు అకాశం ఉందని తెలియజేశారు. ఫిబ్రవరి 27న పోలింగ్ ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరుగుతుందని పేర్కొన్నారు. మార్చి 3న ఓట్ల లెక్కింపు, మార్చి 8లోపు ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంటుందని వెల్లడించారు. పోలీసు, ఇతర శాఖలకు చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలు ఎన్నికల సంఘం ఆదేశాలు పాటించాలని స్పష్టం చేశారు. టెలీ కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ నగేష్, డీఆర్డీవో శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.

సంగారెడ్డిలో మహాత్మాగాంధీకి జగ్గారెడ్డి నివాళి

మహాత్ముడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్

సంగారెడ్డి టౌన్, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి నివాళులర్పించారు. పట్టణంలోని గంజ్‌మైదాన్‌లో ఉన్న మహాత్ముడి విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సాధన కోసం జాతిపిత మహాత్మాగాంధీ చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి తోపాజి అనంతకిషన్, కాంగ్రెస్ నాయకులు జూలకంటి ఆంజనేయులు, కూన సంతోష్, మహేశ్, జార్జి, కసిని రాజు, సుధాకర్, వైప్రభు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



గంజ్ మైదాన్‌లో మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, నాయకులు



సంగారెడ్డిలోని గంజ్ మైదాన్‌లో మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

32 కిలోల గంజాయి పట్టివేత

రూ.50 వేల నగదు, 3 వాహనాలు, 10 సెల్‌ఫోన్లు స్వాధీనం.. ఏడుగురి అరెస్ట్

వివరాలు వెల్లడించిన ఏఎస్పీ సంజీవరావు 7

రైల్వే గేటు మూసివేస్తే సహించం

కోహీర్ మండలం నాగిరెడ్డిపల్లి శివారులో 20 నంబరు గేటు వద్ద చుట్టుపక్కల గ్రామస్థుల ఆందోళన 8

అధికారికో స్కూలు

- 239 పాఠశాలల దత్తత
- పదో తరగతిలో శత శాతం ఉత్తీర్ణతకు కలెక్టర్ చర్యలు
- జిల్లా, డివిజన్, మండల అధికారులకు బడుల కేటాయింపు
- వారంలో రెండ్రోజులు పాఠశాలను సందర్శించాలని ఆదేశాలు
- విద్యార్థుల ప్రగతిని పరిశీలించి రిపోర్టు అందించేలా ప్రణాళిక
- నివేదిక ఆధారంగా వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి





సంగారెడ్డి ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా యువజన క్రీడల అధికారి ఖాసింబేగ్

సంగారెడ్డి అర్బన్, జనవరి 30 (ఆంధ్రజ్యోతి) : పదో తరగతి ఫలితాల్లో సంగారెడ్డి జిల్లాను అగ్రస్థానంలో నిలపడమే లక్ష్యంగా కలెక్టర్ వల్లూరు క్రాంతి ప్రత్యేక కార్యాచరణను రూపొందించారు. గత సంవత్సరం ఫలితాల్లో జిల్లా ఐదో స్థానంలో నిలిచింది. ఈసారి ఎలాగైనా ప్రథమ స్థానం రావాలనే ఉద్దేశంతో విద్యా శాఖ చర్యలు చేపట్టింది. వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా కార్యాచరణ రూపొందించారు. సంగారెడ్డి జిల్లాలో 239 ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 12 వేల మంది పదో తరగతి విద్యార్థులున్నారు. వారంతా మంచి జీపీఏతో ఉత్తీర్ణులయ్యేలా విద్యాశాఖ చర్యలు తీసుకుంది. జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులకు పాఠశాలలను దత్తత ఇచ్చారు. ఒక్కో అధికారికి ఒక్కో పాఠశాలను అప్పగించారు. వారంలో రెండు రోజులు కేటాయించిన పాఠశాలకు వెళ్లి ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారా, యాక్షన్ ప్లాన్ ప్రకారం స్పెషల్ క్లాసులు నిర్వహిస్తున్నారా, ఉపాధ్యాయుల బోధన, మాదిరి పరీక్షల్లో వచ్చిన మార్కుల ఆధారంగా విద్యార్థుల విభజన, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పిల్లల ఇళ్లకు వెళ్లి అవగాహన కల్పిస్తున్నారా, స్పెషల్ క్లాసులకు గైర్హాజరవుతున్న విద్యార్థులను, తల్లిదండ్రులతో ఫోన్‌లో మాట్లాడడం తదితర వాటిపై ఆరా తీయాలి. విద్యార్థులను ఉపాధ్యాయులు దత్తత తీసుకొని చదివించేలా చూసే బాధ్యత సంబంధిత దత్తత అధికారులదే. అయితే వీటిపై నివేదిక ఇచ్చేలా ఓ ప్రొఫార్మాను రూపొందించారు. దత్తత అధికారులు ఇచ్చే నివేదిక ప్రకారం ఎక్కడ లోపాలున్నాయో గుర్తించి తగు చర్యలు తీసుకోనున్నామని డీఈవో వెంకటేశ్వర్లు తెలిపారు.



అందోలు-జోగిపేట మధ్య మొదలైన రోడ్డు విస్తరణ పనులు

అందోలు-జోగిపేట

రోడ్డుకు మహర్దశ

- రూ. 20 కోట్లతో విస్తరణ
- మంత్రి దామోదర్ చొరవతో నిధులు మంజూరు
- నాలుగు లేన్ల రోడ్డు ఏర్పాటు
- ఇరువైపులా 40 ఫీట్లు విస్తరణ
- ప్రారంభమైన పనులు
- సంగుపేట నుంచి అందోలు వరకు మొదటి దశ.. జోగిపేట నుంచి అన్నాసాగర్ వరకు రెండో దశ

జోగిపేట, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): అందోలు-జోగిపేట రోడ్డుకు మహర్దశ పట్టనున్నది. ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న రోడ్డు విస్తరణ పనులు ప్రారంభమయ్యాయి. గతుకుల రోడ్డుతో ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్న ప్రజల వెతలు తీరనున్నాయి. మంత్రి దామోదర్ చొరవతో జాతీయ రహదారి నుంచి అందోలు-జోగిపేట పట్టణం వరకు రోడ్డు విస్తరణ పనులకు రూ. 20 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులతో సుమారు 4.5 కిలోమీటర్ల రోడ్డు విస్తరించనున్నారు. ప్రస్తుతం పనులు చకచకా సాగుతున్నాయి. అందోలు పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం నుంచి హౌసింగ్ బోర్డు మీదుగా జోగిపేటలోని సత్యసాయి కాలనీ వరకు సుమారు 3 కిలోమీటర్ల మేర గతంలోనే రోడ్డు విస్తరణ జరిగి మధ్యలో డివైడర్లు ఏర్పాటయ్యాయి. కాగా, విస్తరణ జరిగిన రోడ్డును మినహాయించి మరో 4.8 కిలోమీటర్ల మేర రోడ్డును ప్రస్తుతం వెడల్పు చేయనున్నారు. అందోలు పట్టణ శివార్లలో ఉన్న జాతీయ రహదారి అండర్ బ్రిడ్జ్ (సంగుపేట చౌరస్తా) నుంచి అందోలు రంగనాయక ఆలయం వరకు 2.8 కిలోమీటర్ల మేర మొదటి దశలో రోడ్డును విస్తరించనున్నారు. రెండో దశలో జోగిపేట పట్టణంలోని సత్యసాయి కాలనీ నుంచి అన్నాసాగర్ వరకు మరో 1.7 కి.మీ. రోడ్డును వెడల్పు చేయనున్నారు.

విస్తరణ ఇలా....

విస్తరణ పనులు పూర్తయితే ఈ రోడ్డు హైవేతో పోటీపడేలా విశాలంగా మారనున్నది. మధ్యలో 4 ఫీట్ల వెడల్పుతో రోడ్డు మధ్యలో డివైడర్ ఏర్పాటు చేయనున్నారు. డివైడర్ నుంచి ఒక్కోవైపు సుమారు 40 అడుగుల మేర రోడ్డును విస్తరించనున్నారు. ఇందులో సుమారు 26 అడుగుల మేర బీటీ రోడ్డును ఏర్పాటు చేయనుండగా, పక్కన మరో 10 అడుగుల మేర

మిగతా 8వ పేజీలో

వెలుగులివ్వని సోలార్

తూప్రాన్ మున్సిపాలిటీలో ముందుకుసాగని ప్రయోగాత్మక స్కీం



తూప్రాన్ మున్సిపల్ కార్యాలయం పైకప్పుపై ఏర్పాటు చేసిన సోలార్ పలకలు

తూప్రాన్, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కార్యాలయానికి సోలార్ వెలుగు అందించేందుకు ఏర్పాటు చేసిన ప్రయోగాత్మక పథకం ఆదిలోనే అటకెక్కింది. మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో ప్రతి నెలా 2వేల యూనిట్ల విద్యుత్‌ను వినియోగిస్తుంటారు. రూ. 25వేలకు పైగా కరెంటు బిల్లులు చెల్లించాల్సి వస్తుంది. వీధి దీపాలకు మరో 10వేల యూనిట్ల విద్యుత్‌ను వినియోగిస్తుంటారు. మున్సిపాలిటీకి వచ్చే ఆదాయంలో ఎక్కువ భాగం విద్యుత్ వినియోగానికే ఖర్చవుతుంటుంది. ఈ ఖర్చును ఆదా చేయడం కోసం మునిసిపల్ కార్యాలయానికి సోలార్ విద్యుత్ అందించేందుకు తెలంగాణ రాష్ట్ర రెనవెబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (టీఎస్ఆర్ఈడీసీవో) ముందుకువచ్చింది. 15వ ఆర్థిక సంఘం నిధులతో 135 యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసేలా సోలార్ విద్యుత్ పలకలను ఏర్పాటు చేసేందుకు ఈమేరకు ఓ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈమేరకు మున్సిపల్ కార్యాలయం డాబాపై ఏడు నెలల క్రితం మూడు విద్యుత్ పలకలను ఏర్పాటు చేశారు. సోలార్ విద్యుత్ సిస్టంను బిగించేందుకు రెడ్‌కో సంస్థకు రూ. 20.68 లక్షల చెక్‌ను అందజేసినా డబ్బులు జమకాకపోవడంతో పనులు నిలిచిపోయాయి. పనులు చేసేందుకు రెడ్‌కో సంస్థ సిద్ధంగా ఉన్నా నిధులు రాక నిలిచిపోయాయి. సోలార్ విద్యుత్ ఏర్పాటుకు నిధుల కోసం ప్రయత్నాలు చేస్తున్నామని, నిధులు రాగానే పనులు తిరిగి ప్రారంభిస్తామ మునిసిపల్ కమిషనర్ గణేశ్‌రెడ్డి తెలిపారు.



రాష్ట్రస్థాయి క్రీడల్లో ఏఆర్ కానిస్టేబుల్ రాజశేఖర్

పోలీస్ క్రీడల్లో మెదక్ జిల్లాకు

బంగారు పతకం

మెదక్ అర్బన్, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్‌లో జరుగుతున్న 3వ తెలంగాణ రాష్ట్రస్థాయి పోలీసు స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌లో మెదక్ జిల్లాకు బంగారు పతకం దక్కింది. జిల్లా పోలీసుశాఖలో పనిచేస్తున్న ఏఆర్ కానిస్టేబుల్ రాజశేఖర్ టేబుల్ టెన్నిస్ డబుల్స్ విభాగంలో బంగారు పతకాన్ని, సింగిల్స్‌లో కాంస్య పతకాన్ని గెలుచుకున్నారు. ఉత్తమ ప్రతిభను కనబర్చిన ఆయనను జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్ రెడ్డి గురువారం అభినందించారు.



దిగ్వాల్ శివారులో నిర్మించిన వ్యవసాయ మార్కెట్ గిడ్డంగి



వ్యవసాయ మార్కెట్ గోదాంలో నిల్వ ఉంచిన రేషన్ బియ్యం

రైతుల కోసం గోదాం నిర్మిస్తే.. అద్దెకిచ్చారు!

కోహీర్, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): రైతులు పండించిన పంటను గిట్టుబాటు ధర లభించేంతవరకు భద్రపర్చుకొనేందుకు వీలుగా కేంద్ర ప్రభుత్వం నాబార్డు నిధులతో గిడ్డంగులను నిర్మిస్తే మరో ప్రభుత్వ శాఖకు అద్దెకిచ్చారు. సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలం దిగ్వాల్ శివారులో రూ. 1.50 కోట్ల నాబార్డు నిధులతో 2,500 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో వ్యవసాయ మార్కెటింగ్‌శాఖ ఆధ్వర్యంలో గిడ్డంగిని 2017లో నిర్మించారు. ఇప్పటివరకు ఒక్క రైతు కూడా తమ పంటను నిల్వ చేయలేదు. మొదట్లో బతుకమ్మ చీరలను నిల్వ చేసేందుకు ఉపయోగించారు. అనంతరం 2019లో ఈ గోదామును సివిల్‌సప్లై శాఖకు నెలకు రూ.41 వేల చొప్పున అద్దెకిచ్చారు. ప్రస్తుతం రేషన్ బియ్యం నిల్వ కోసం వినియోగిస్తున్నారు. మండలంలో పత్తి, సోయాబీన్, కంది, మొక్కజొన్న పంటలు వేల ఎకరాల్లో సాగు చేస్తారు. పంట చేతికిరాగానే ధర ఎంతున్నా తప్పనిసరై రైతులు వెంటనే విక్రయిస్తున్నారు. గోదాం ఉన్నా తమకేమీ ఉపయోగంలేదని, నిల్వ చేసుకునే అవకాశం లేకపోవడంతో ధర తక్కువైనా పంటను విక్రయిస్తున్నామని రైతులు వాపోతున్నారు.

నిరుద్యోగులకు ఉచిత శిక్షణ

గజ్వేల్, జనవరి 30(ఆంధ్రజ్యోతి): గజ్వేల్ పట్టణంలోని ఆజాద్ డిఫెన్స్ అకాడమీలో ఉచితంగా డిఫెన్స్‌తో పాటు పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ, అన్ని రకాల ప్రభుత్వ ఉద్యోగాలకు కోచింగ్ ఇవ్వనున్నామని అకాడమీ నిర్వాహకులు నీల చంద్రం తెలిపారు. గురువారం గజ్వేల్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్న సంకల్పంతో ఆజాద్ అకాడమీ కృషి చేస్తుందని తెలిపారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ద్వారా వెలువడిన ఆర్ఆర్‌బీ, గ్రూప్-డి, ఇండియన్ ఎయిర్‌ఫోర్స్, అగ్నివీర్ కోచింగ్ కొనసాగుతుందని పేర్కొన్నారు. ఫిబ్రవరి 1, 2వ తేదీల్లో తెలంగాణ స్టేట్ కానిస్టేబుల్, ఎస్ఐ పోస్టులకు గానూ ఫ్రీ డెమో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 9392691069, 9948643620 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు. వారితో నిర్వాహకులు జైపాల్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, నవీన్, రమేశ్, అంజద్, శ్రీకాంత్ తదితరులున్నారు.

50 టీఎంసీలతో వద్దన్నా.. బీఆర్ఎస్ వినలేదు

● ఘోష్ కమిటీ విచారణ కొనసాగుతోంది
● గూడు చెదిరిన దృశ్యం కవితా సంపుటిలో నిర్వాసితుల గోసను కళ్లకు కట్టినట్లు వివరించారు
● ఎమ్మెల్సీ కోదండరాం


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కోదండరాం

సిద్దిపేట కలెక్టరేట్, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): మల్లన్నసాగర్ రిజర్వాయర్‌ను 50 టీఎంసీలతో నిర్మించడం అవసరం లేదని, పరిధిని తగ్గించి నిర్వాసితుల సంఖ్య తగ్గించాలని ప్రభుత్వానికి ఎంత చెప్పినా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని ఎమ్మెల్సీ కోదండరాం ఆరోపించారు. ఈ విషయంపై జస్టిస్ ఘోష్ కమిషన్ విచారణ కొనసాగుతుందని ఆయన తెలిపారు. మల్లన్నసాగర్ నిర్వాసితులపై కొండి మల్లారెడ్డి రాసిన కవిత సంపుటి 'గూడు చెదిరిన దృశ్యం' పుస్తక ఆవిష్కరణ కార్యక్రమాన్ని సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో గురువారం సాయంత్రం నిర్వహించారు. కోదండరాం ముఖ్యఅతిథిగా పాల్గొని గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తితో కలిసి పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టుల్లో భూములు, ఇళ్లు కోల్పోయి రోడ్డున పడ్డ రైతుల జీవితాలను రచయిత కళ్లకు కట్టినట్టుగా చూపించారన్నారు. భౌగోళిక పరిస్థితుల పరంగా అంత పెద్ద ప్రాజెక్టు ఆ ప్రదేశంలో నిర్మిస్తే భూకంపాలకు దారి తీస్తుందని కేంద్ర సంస్థలు హెచ్చరికలు జారీ చేసినా గత ప్రభుత్వం బేఖాతరు చేసిందని గుర్తుచేశారు. ప్రాజెక్టులలో భూములు కోల్పోయిన రైతులకు, ఇళ్లు కోల్పోయిన నిర్వాసితులకు సరైన న్యాయం జరగలేదన్నారు. ఆ బాధతో ఓ రైతు తన ఇంట్లో తానే సొంతగా చితిపెట్టుకుని చనిపోయిన సంఘటనలు సైతం ఉన్నాయన్నారు. నిర్వాసితులు ఇప్పటికీ ఆత్మగౌరవంతో బతకలేకపోతున్నారన్నారని, వారి జీవిత స్థితిగతులపై కొన్ని మల్లారెడ్డి ఇంత చక్కగా పుస్తకం రాయడం గొప్ప విషయం అని అందుకు ఆయనను అభినందిస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో హన్మంతరెడ్డి, కిసరి స్వామి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మెదక్ నుంచి మిర్జాపల్లి వరకు
రైల్వేలైన్ పొడిగించాలి

● కేంద్ర రైల్వే మంత్రికి లేఖ రాసిన మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి

మెదక్ మున్సిపాలిటీ, జనవరి 30(ఆంధ్రజ్యోతి) : తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడి ఉన్న మెదక్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా నూతనంగా రైల్వేలైన్‌ను పొడిగించాలని మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్‌రెడ్డి కోరారు. మెదక్ నుంచి మిర్జాపల్లి వరకు రైల్వేలైన్‌ను అనుసంధానించాలని కోరుతూ కేంద్ర రైల్వే శాఖ మంత్రికి గురువారం ఆయన లేఖ రాసినట్లు తెలిపారు. ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే రైల్వేలైన్ ఏర్పాటు ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. ప్రఖ్యాతిగాంచిన సీఎస్ఐ చర్చి, ఏడుపాయల వనదుర్గా దేవస్థానం, మెదక్ ఖిల్లా వంటి పర్యాటక ప్రాంతాలున్నాయని గుర్తుచేశారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే అప్పటి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో అక్కన్నపేట నుంచి మెదక్‌కు నూతన రైల్వేలైన్ మంజూరు చేయించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం ఇక్కడి నుంచి మిర్జాపల్లి వరకు రైల్వేలైన్ మంజూరు చేయాలని, ఇందుకోసం త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలవబోతున్నట్లు తెలిపారు. ఇక్కడి అవసరాలు, అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని కేంద్ర రైల్వేశాఖ మంత్రి రైల్వేలైన్ అనుసంధానం కోసం మంజూరు ఇవ్వాలని కోరారు.

పేకాట స్థావరంపై దాడి.. నలుగురి అరెస్ట్

వెల్దుర్తి, జనవరి 30 (ఆంధ్రజ్యోతి) : పేకాల స్థావరంపై వెల్దుర్తి పోలీసులు దాడిచేసి నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. ఎస్ఐ రాజు తెలిపిన వివరాల ప్రకారం.. వెల్దుర్తిలోని అంగడిపేట వీధిలో పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు దాడిచేసి నలుగురిని అదుపులోకి తీసుకున్నామన్నారు. వారి నుంచి రూ.26,570 నగదు, 52 పేక ముక్కలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వివరించారు.

పొలంలో జారిపడి యువకుడి మృతి

చేగుంట, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): రాత్రిపూట పొలంలో జారిపడి యువకుడు మృతిచెందిన సంఘటన చేగుంట మండలం చిట్టోజిపల్లిలో చోటుచేసుకున్నది. స్థానికుల వివరాల మేరకు.. గ్రామానికి చెందిన గోపి తిరుపతి(26) బుధవారం రాత్రి పొలానికి వెళ్లాడు. ఈ క్రమంలో కాలు జారి పొలంలో పడిపోవడంతో ఊపిరాడక మృతిచెందాడు. మృతుడు రెండేళ్ల నుంచి మద్యానికి బానిసయ్యాడు. రాత్రి ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబసభ్యులు పొలం వద్దకెళ్లి చూడగా.. విగతజీవిగా కనిపించాడు. తిరుపతికి భార్య స్వప్న, ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని తూప్రాన్ ప్రభుత్వాస్పత్రికి తరలించినట్లు ఎస్ఐ చైతన్యకుమార్‌రెడ్డి వెల్లడించారు.

50 కిలోల ప్లాస్టిక్ కవర్ల సీజ్

నారాయణఖేడ్, జనవరి 30 (ఆంధ్రజ్యోతి) : నారాయణఖేడ్ పట్టణంలో మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ ఆదేశాల మేరకు దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. 50 కిలోల ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకున్నట్లు మున్సిపల్ శానిటేషన్ అధికారి శ్రీనివాస్ తెలిపారు. ప్లాస్టిక్ కవర్లను వినియోగిస్తున్న వ్యాపారులకు జరిమానా విధించినట్లు పేర్కొన్నారు.

స్వయం ఉపాధిలో మహిళలు రాణించాలి

సిద్దిపేట జిల్లా మహిళా సంక్షేమ సహకార అధికారి శారద


సర్టిఫికెట్లను అందజేస్తున్న దృశ్యం

సిద్దిపేట అర్బన్, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): స్వయం ఉపాధిలో మహిళలు రాణించి ఆర్థికంగా ఎదగాలని జిల్లా మహిళా సంక్షేమ సహకార అధికారి శారద, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ మంజుల రాజనర్సు అన్నారు. సిద్దిపేటలో హాసిని టైలరింగ్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో ఉచితంగా కుట్టు మిషన్, మగ్గం, బ్యూటీషియన్ కోర్సులలో శిక్షణ పొందిన 30 మంది మహిళలకు గురువారం వారు సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ స్టేట్ చైర్మన్ వడగన రమేష్, స్టేట్ ప్రధాన కార్యదర్శి అశోక్‌రెడ్డి, హ్యూమన్ రైట్స్ జిల్లా చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, హాసిని ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ సాయి ప్రసన్న, ట్రైనర్స్ జ్యోతి, లహరి తదితరులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

విద్యుదాఘాతంతో రైతు మృతి

ములుగు, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతంతో ఓ రైతు మృతి చెందిన సంఘటన ములుగు మండల పరిధిలో గురువారం చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని క్షీరాసాగర్ గ్రామానికి చెందిన కుకునూరి శ్రీనివాస్(42) తన పొలం వద్దకు నడుచుకుంటూ వెళ్తుండగా.. భూమిపై పడి ఉన్న విద్యుత్ వైరును గమనించలేదు. శ్రీనివాస్ కాలుకు విద్యుత్ వైరు తగిలి షాక్‌కు గురవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. గమనించిన స్థానికులు వెంటనే వారి కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న కుటుంబ సభ్యులు విగత జీవిగా పడి ఉన్న శ్రీనివాస్‌ను చూసి బోరున విలపించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. శ్రీనివాస్ భార్య సరిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

సదాశివపేట, జనవరి 30: (ఆంధ్రజ్యోతి) : రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతిచెందిన సంఘటన గురువారం సదాశివపేట పట్టణ పరిధిలో ప్రియదర్శిని స్పిన్నింగ్ మిల్ పరిశ్రమ సమీపంలో 65వ జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. సీఐ మహేష్‌కుమార్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. ప్రియదర్శిని స్పిన్నింగ్ కాలనీకి చెందిన ఎదురింటి బాలమ్మ (50) గురువారం సాయంత్రం జాతీయ రహదారిని దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బాలమ్మ అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలి కొడుకు వెంకటేశం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్టు సీఐ మహేష్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడి..

చికిత్స పొందుతూ యువకుడి మృతి

వర్గల్, జనవరి 30 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో ఓ యువకుడు గురువారం మృతిచెందాడు. గౌరారం ఎస్ఐ కరుణకర్‌రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం.. మినాజీపేట గ్రామానికి చెందిన దుండిగల్ల వెంకటేశ్(32) ఈనెల 12వ తేదీ సాయంత్రం 6.30 గంటల ప్రాంతంలో తన ద్విచక్రవాహనంపై మినాజీపేట నుంచి తునికి ఖాల్సా వైపు వెళ్తుండగా ఎదురుగా వస్తున్న మహేంద్ర బొలేరో వాహనం డ్రైవర్ అజాగ్రత్తగా నడిపి ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టాడు. ద్విచక్రవాహనం అదుపుతప్పడంతో వెంకటేశ్ కింద పడగా, తలకు బలమైన గాయాలయ్యాయి. వెంకటేశ్‌ను చికిత్స కోసం హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో గురువారం మృతిచెందాడు. వెంకటేశ్ సోదరుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

మోటార్‌సైకిల్‌ను ఢీకొట్టిన కారు

ఒకరికి తీవ్ర గాయాలు

కొండపాక, జనవరి 30 (ఆంధ్రజ్యోతి) : మోటార్ సైకిల్‌ను కారు ఢీకొట్టడంతో ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన కొండపాక మండలం వెలికట్ట క్రాస్ రోడ్డు వద్ద గురువారం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి.. నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన రామ్‌రెడ్డి మోటారుసైకిల్‌పై చేర్యాల వైపు నుంచి సిద్దిపేటకు వెళ్తున్నాడు. వెలికట్ట క్రాస్ రోడ్ వద్ద మలుపు తీసుకుంటుండగా సిద్దిపేట వైపు నుంచి హైదరాబాద్‌కు వెళుతున్న కారు ఢీకొట్టింది. దాంతో రామ్‌రెడ్డి కింద పడిపోగా తీవ్ర గాయాలు అయ్యాయి. టోల్ ప్లాజా అంబులెన్స్ సిబ్బంది అక్కడికి చేరుకుని ప్రథమ చికిత్స చేసి రామ్‌రెడ్డిని సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు.

జీవితంపై విరక్తితో మహిళ ఆత్మహత్య

మిరుదొడ్డి, జనవరి30 (ఆంధ్రజ్యోతి) : జీవితంపై విరక్తితో మహిళ ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన అక్బర్‌పేట-భూంపల్లి మండలం మోతె గ్రామంలో చోటుచేసుకున్నది. ఎస్ఐ హరీష్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గోత్రాల జ్యోతి(36) అనారోగ్య సమస్యలతో, ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ జీవితంపై విరక్తి చెందింది. బుధవారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకున్నది. జ్యోతికి భర్త రాజు, కుమారుడు జస్వంత్, కుమార్తె గాయత్రి ఉన్నారు. కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దుబ్బాక ఆసుపత్రికి తరలించారు.

కుంటలో దూకి వృద్ధురాలు..

గజ్వేల్‌రూరల్, జనవరి 30(ఆంధ్రజ్యోతి): జీవితంపై విరక్తితో ఓ వృద్ధురాలు కుంటలో దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని సంగుపల్లిలో గురువారం చోటుచేసుకున్నది. వివరాల్లోకి వెళితే సంగుపల్లికి చెందిన బడే సత్తమ్మ(66) భర్తతో పాటు కొడుకులు కొన్ని రోజుల క్రితం మృతిచెందారు. తీవ్ర మనోవేదనలో ఉన్న సత్తమ్మ జీవితంపై విరక్తితో సంగుపల్లి సమీపంలోని పాతకుంటలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

32 కిలోల గంజాయి పట్టివేత

- ఏడుగురి అరెస్టు.. రూ.50 వేల నగదు, మూడు వాహనాలు, 10 సెల్‌ఫోన్లు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన ఏఎస్పీ సంజీవరావు



సమావేశంలో మాట్లాడుతున్న ఏఎస్పీ సంజీవరావు

మునిపల్లి, జనవరి 30 (ఆంధ్రజ్యోతి) : ముంబయి నుంచి హైదరాబాద్‌కు మూడు వాహనాల్లో అక్రమంగా తరలిస్తున్న 32 కిలోల గంజాయిని మునిపల్లి పోలీసులు, సీసీఎస్ పోలీసులు కంకోల్ టోల్‌ప్లాజా వద్ద గురువారం ఉదయం పట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను సంగారెడ్డి జిల్లా అదనపు ఎస్పీ సంజీవరావు, డీఎస్పీ సత్తయ్యగౌడ్ మునిపల్లి పోలీస్‌స్టేషన్‌లో వెల్లడించారు. ఒడిశా రాష్ట్రం గజపతి జిల్లాకు చెందిన బికాస్ కుమార్ మాలీ, సునీల్‌కుమార్ సహో, సంతన్ జాని, అక్షయ్‌కుమార్ గమంగో, రాజ్ కుమార్ బర్దన్, మహారాష్ట్రకు చెందిన దూకల్లె వసంత్ బాబురావు, హన్మంత్ రామదాస్ పవార్ ఓ ముఠాగా ఏర్పడ్డారు. ఒడిశా రాష్ట్రం నుంచి బికాస్‌కుమార్ మాలీ గంజాయిని సేకరించి గుట్టుచప్పుడు కాకుండా కార్లల్లో.. ప్రత్యేకంగా క్యాబిన్లు తయారు చేసి మహారాష్ట్రకు తీసుకొచ్చి అక్కడి నుంచి కర్ణాటక రాష్ట్రంలోని బీదర్, గుల్బర్గ, మహారాష్ట్రలోని పూణే, సోలాపూర్, మాలెగావ్, వాశి, గోవా రాష్ట్రానికి చెందిన వారికి విక్రయించి డబ్బు సంపాదిస్తున్నారు. గురువారం ఉదయం ముంబయి నుంచి హైదరాబాద్‌కు వాహనాల్లో ఎండు గంజాయిని తరలిస్తున్నట్లు పక్కా సమాచారంతో సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం కంకోల్ టోల్‌ప్లాజా వద్ద మునిపల్లి ఎస్ఐ రాజేష్‌నాయక్ ఆధ్వర్యంలో పోలీసులు, సీసీఎస్ పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో అనుమానంగా ఉన్న మూడు వాహనాలను ఆపి క్షుణ్ణంగా పరిశీలించి, ఎండు గంజాయి ఉన్నట్లు గుర్తించారు. దీంతో నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా.. డ్రైవర్ సీటు వెనకాల ప్రత్యేకంగా క్యాబిన్ తయారు చేసి 32 కిలోల ఎండు గంజాయిని తరలిస్తున్నట్లు నిందితులు ఒప్పుకున్నట్లు వారు వివరించారు. దీంతో మూడు వాహనాలను రూ.50 వేల నగదు, 10 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకొని మునిపల్లి పోలీస్‌స్టేషన్ తరలించారు. గంజాయి విలువ సుమారు రూ.6.50 లక్షల వరకు ఉన్నట్లు తెలిపారు. కాగా మహారాష్ట్రకు చెందిన రావు సాహెబ్ గెనాకాలే, ఒడిస్సా రాష్ట్రానికి చెందిన కృష్ణ పరారీలో ఉన్నారని, త్వరలోనే పట్టుకుంటామన్నారు. ఈ సమావేశంలో కొండాపూర్ సీఐ వెంకటేశం, మునిపల్లి, పుల్కల్ ఎస్ఐలు రాజేష్ నాయక్, పాటిల్ క్రాంతికుమార్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్లు శివకుమార్, రామునాయుడు, శ్రీకాంత్, ఏఎస్ఐ మాణిక్‌రెడ్డి, సిబ్బంది రేఖ్య, మతీన్, శశి, అన్వర్, సలీం, ప్రశాంత్, వందాస్, ఉదయ్‌కిరణ్, మోహన్, సతీష్, ఆసిఫ్, హనీఫ్, పాండు తదితరులు పాల్గొన్నారు.

కూడవెల్లి జనజాతర

రెండో రోజు భారీగా తరలివచ్చిన భక్తులు

ప్రత్యేక పూజలు నిర్వహించిన న్యాయాధికారి



దుబ్బాక, జనవరి 30 (ఆంధ్రజ్యోతి) : అక్బర్‌పేట-భూంపల్లి మండలంలోని రామేశ్వరంపల్లి కూడవెల్లి రామలింగేశ్వరాలయం జాతర రెండవరోజైన గురువారం భక్తజనసందోహంగా మారింది. ఆలయంలో తెల్లవారుజామున స్వామివారికి మహాన్యాస ఏకాదశరుద్రాభిషేకంతో పాటు విశేష పూజలను నిర్వహించారు. స్వామివారి దర్శనానికి భక్తులు బారులు తీరారు. గంటల తరబడి వెచిఉంది దర్శనం చేసుకుని వేడుకున్నారు. ప్రధాన దారి నుంచి కూడవెల్లి చేరుకునే మార్గమంతా సందడిగా మారింది. తాత్కాలికంగా వెలిసిన దుకాణాల వద్ద కిక్కిరిసింది. సుమారు 80 వేల మంది భక్తులు జాతరకు విచ్చేశారని దేవాదాయశాఖ అధికారులు వెల్లడించారు. జిల్లా ప్రధాన న్యాయాధికారి సాయిరమాదేవి రామలింగేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దుబ్బాక సీఐ శ్రీనివాస్, ఎస్ఐ గంగరాజు, భూంపల్లి ఎస్ఐ హరికృష్ణగౌడ్ ఆధ్వర్యంలో బందోబస్తును నిర్వహించారు.





ఆలయంలో స్వామివారి ఊరేగింపు, కూడవెల్లి జాతరకు తరలివచ్చిన జనం



పుల్లూరు బండపై భక్తుల సందడి

పుల్లూరులో భక్తిపారవశ్యం



పల్లకీసేవ నిర్వహిస్తున్న అర్చకులు, భక్తులు

సిద్దిపేట రూరల్, జనవరి 30(ఆంధ్రజ్యోతి) : సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు బండ జాతర రెండోరోజు భక్తులతో కిక్కిరిసింది. గురువారం ఆలయ వంశపారంపర్య అర్చకులు కలకుంట్ల రంగచారి, శ్రీనివాసచార్యులు ఆధ్వర్యంలో స్వామివారికి గోపాల కాల్వలు సేవ, సుదర్శన నరసింహ హోమం, విష్ణుసహస్ర నామ పారాయణం తదితర పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఉత్సవమూర్తులను అలంకరించి బండపై ఊరేగించారు. పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్నారు. జాతర సందర్భంగా బండపై చిన్నారులతో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కనకయ్యగౌడ్, డైరెక్టర్లు, మాజీ సర్పంచ్ నరేశ్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ లతావెంకట్ తదితరులు పాల్గొన్నారు.

పాహిమాం మాతా

చుంచనకోట ఆలయంలో నవరాత్రోత్సవాలు

చేర్యాల నుంచి పాదయాత్రగా వెళ్లిన భక్తులు

చేర్యాల, జనవరి 30 (ఆంధ్రజ్యోతి) : చేర్యాల మండలం చుంచనకోట గ్రామంలోని నారసింహ గురుస్థానం.. భువనేశ్వరీ మందిరంలో శైశిర మాఘ నవరాత్రోత్సవాలు గురువారం అత్యంత ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి అభిషేకం నిర్వహించి, విశేష అలంకరణగావించారు. తెల్లవారుజామున చేర్యాల పట్టణంలోని అభయాంజనేయ స్వామి ఆలయం నుంచి చుంచనకోట ఆలయం వరకు భక్తులు పాదయాత్రగా తరలివచ్చారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం దేవీ స్తోత్రనామపారాయణం చేశారు.







పుల్లూరు బండపై కిక్కిరిసిన జనం, పూజలు చేస్తున్న భక్తులు, అమ్మవారి నామస్మరణతో చేర్యాల నుంచి పాదయాత్రగా చుంచనకోటకు తరలివెళ్తున్న భక్తులు

వసంత పంచమి ఏర్పాట్ల పరిశీలన



వర్గల్ విద్యాధరి క్షేత్రం వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఏసీపీ పురుషోత్తంరెడ్డి

వర్గల్, జనవరి 30 (ఆంధ్రజ్యోతి) : వర్గల్ విద్యాధరి క్షేత్రంలో ఈనెల 3న నిర్వహించనున్న వసంత పంచమి (శ్రీపంచమి) ఏర్పాట్లను గజ్వేల్ ఏసీపీ పురుషోత్తంరెడ్డి గురువారం పర్యవేక్షించారు. ప్రత్యేక, సాధారణ దర్శనం, పార్కింగ్, అక్షరభ్యాస మండపాన్ని పరిశీలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు రద్దీ దృష్ట్యా పటిష్ట బందోబస్తుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆలయం చుట్టూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట గజ్వేల్‌రూరల్ సీఐ మహేందర్‌రెడ్డి, గౌరారం ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి ఉన్నారు.

అసెంబ్లీ స్పీకర్‌కు ఆహ్వానం..



స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు అందజేసిన ఆహ్వానపత్రిక

వర్గల్ విద్యాధరి క్షేత్రంలో జరగనున్న వసంత పంచమి వేడుకలకు రావాల్సిందిగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు ఆలయ కమిటీ సభ్యులు కోరారు. ఈ మేరకు గురువారం ఆయనను కలిసి ఆహ్వానపత్రిక అందజేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు దేవత ఓంకార్, మాలె శ్రీనివాస్, సోమేశ్వర్ పాల్గొన్నారు.

ఒంటిపై డీజిల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం

- ఇంటి గోడ కూల్చారంటూ సిద్దిపేట మున్సిపల్ కార్యాలయం ఎదుట ఓ కుటుంబం హల్‌చల్
- మాజీ కౌన్సిలర్ కక్ష సాధింపుతో చేస్తున్నారని ఆవేదన
- నచ్చజెప్పిన పోలీసులు, మున్సిపల్ అధికారులు

సిద్దిపేట టౌన్, జనవరి30 (ఆంధ్రజ్యోతి) : క్షక్ష సాధింపుతో తమకు ఎలాంటి సమాచారమివ్వకుండానే ఇంటి గోడను కూల్చివేశారంటూ ఓ కుటుంబం సిద్దిపేట మున్సిపల్ కార్యాలయం ఎదుట డీజిల్ పోసుకొని గురువారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. బాధితులు, స్థానికుల వివరాల ప్రకారం.. సిద్దిపేట పట్టణంలోని 12వ వార్డు రాఘవేంద్రనగర్ కాలనీకి చెందిన పసూపునూరి నిర్మల తనకున్న 145 గజాల్లో ఇంటి నిర్మాణం కోసం 2021లో మున్సిపల్ కార్యాలయంలో రూ.70 వేలు చెల్లించి అనుమతి పొందింది. 45 గజాలు వెనక్కి జరిగి 100 గజాల్లో ఇంటి నిర్మాణం చేసింది. కాగా సెట్‌బ్యాక్‌లో రోడ్డుకు 4 ఫీట్లు వదిలి ఇంటి బోరు పాయింట్ నుంచి 2022లో ప్రహరి మినహా ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేశారు. అదే ఏడాది చివరి నెలలో ప్రహరి నిర్మాణం చేపడుతుండగా కాలనీకి చెందిన ఇద్దరు మున్సిపల్ కార్యాలయంలో ఎలాంటి ఆధారాలు చూపెట్టకుండానే సెట్‌బ్యాక్ లేదని తమపై ఫిర్యాదు చేశారు. నోటీసులివ్వకుండానే మున్సిపల్ అధికారులు ప్రహరిని కూల్చివేయడంతో కోర్టుకు వెళ్లి ఇంజక్షన్ ఆర్డర్ తీసుకున్నారు. ఈ మేరకు 2023లో కోర్టు నుంచి అనుకూలంగా తీర్పు రావడంతో 15 రోజుల క్రితం ప్రహరీ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. అధికారులు ఎలాంటి నోటీసులివ్వకుండా పోలీసులను అడ్డుపెట్టుకుని ప్రహరీని కూల్చివేయడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో గురువారం నిర్మల కుటుంబం మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆత్మహత్యకు పాల్పడగా పోలీసులు, మున్సిపల్ అధికారులు నచ్చజెప్పారు.

మాజీ కౌన్సిలర్ కక్ష్యసాధింపుతోనే కూల్చివేతలు



కూల్చివేసిన ప్రహరీ

మాజీ కౌన్సిలర్‌కు తమ ఇంటి నిర్మాణం కోసం రూ.లక్ష వరకు వసూలు చేశాడని చెప్పడంతోనే కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని బాధితులు ఆరోపించారు. 2021లో ఇంటి నిర్మాణం కోసం అనుమతి రాగా అప్పటి కౌన్సిలర్ 18 ఫీట్లు వెనకకు జరిగి ఇంటి నిర్మాణం చేపట్టాలని 4 ఫీట్లు మాత్రమే జరిగి ఇళ్లు నిర్మాస్తున్నారని, తనకెంతా ఇస్తావంటూ అడగగా రూ.లక్ష చెల్లించినట్లు బాధితులు రోదిస్తూ తెలిపారు. 2022 ఏడాది చివరి నెలలో మున్సిపల్ అధికారులు వచ్చి కూల్చడంలో స్థానిక కౌన్సిలర్ పాత్ర ఉందని తెలియడంతో రూ. లక్ష ఇచ్చానా ఎలా కూల్చివేస్తారని ప్రశ్నించామన్నారు. అందరి ముందు చెప్తావా అంటూ మనసులో పెట్టుకుని ఇదంతా చేస్తున్నాడని ఆరోపించారు.



సిద్దిపేట మున్సిపల్ కార్యాలయం ఎదుట ఒంటిపై డీజిల్ పోసుకొని ఆత్మహత్యయత్నానికి పాల్పడుతున్న బాధితులు

గోడను ఎలా కూలగొట్టుతారు?

డబ్బులు కూడపెట్టుకుని కట్టుకున్న ఇంటి గోడను మునిసిపల్ సిబ్బంది ఎలా కూలగొడతారని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మండిపడ్డారు. గురువారం సిద్దిపేట పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద తమ ఇంటి గోడను మున్సిపల్ సిబ్బంది కూల్చివేశారంటూ బాధితులు డీజీల్ పోసుకొని ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డ విషయం తెలుసుకొని వారిని పరామర్శించి ఆందోళన పడవద్దని కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఈ సందర్భంగా అత్తుఇమామ్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబం డబ్బులు పోగు చేసుకుని గతంలో ఓ ఇల్లు నిర్మాణం చేసుకున్నారన్నారు. ఆ ఇంటి నిర్మాణంలో ప్రహరీ నిర్మించేందుకు ఓ మాజీ కౌన్సిలర్ లక్ష రూపాయలు డిమాండ్ చేశారని ఆరోపించారు. డబ్బు ఇవ్వకపోవడంతో గతంలో ఇంటి గోడ నిర్మించకుండా అడ్డుపడి మున్సిపల్ అధికారులతో ఇంటిని కూడా కూల్చివేశారని తెలిపారు. దీంతో బాధితులు కోర్టును ఆశ్రయించి, కోర్టు ఆదేశాల మేరకు ఇంటి గోడ నిర్మించడంతో మళ్లీ మున్సిపల్ సిబ్బంది వచ్చి ఎలాంటి అనుమతులు లేకుండా ఇంటి గోడ కూల్చివేయడం అన్యాయమని తెలిపారు. బాధితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఇలాగే వ్యవహరిస్తే వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు మిమ్మల్ని బొంద పెట్టడం ఖాయమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గయాజుద్దీన్, నజ్జు, ఫయాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా సంగారెడ్డి కలెక్టరేట్‌లో మౌనం పాటిస్తున్న జిల్లా అధికారులు, ఉద్యోగులు



వెల్దుర్తి తహసీల్దార్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న తహసీల్దార్, సిబ్బంది

మహాత్ముడి అడుగుజాడల్లో నడవాలి

మహాత్మాగాంధీ అడుగుజాడల్లో నడవాలని పలువురు పేర్కొన్నారు. సంగారెడ్డి, మెదక్ జిల్లాలో జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. - న్యూస్ నెట్‌వర్క్



సంగారెడ్డి జడ్పీ ఆవరణలో గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే చింతాప్రభాకర్, బీఆర్ఎస్ శ్రేణులు



మెదక్‌లో గాంధీ విగ్రహానికి పూలమాలవేసి వినతిపత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి

కాంగ్రెస్ పాలన తీరు మార్చుకోవాలి

కాంగ్రెస్ తీరు మార్చుకోవాలని పలువురు బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో మహాత్మాగాంధీ విగ్రహానికి కాంగ్రెస్ 420 మోసాలపై వినతిపత్రం అందజేశారు. - న్యూస్ నెట్‌వర్క్

న్యూస్ బాక్స్

గడ్డపోతారం మున్సిపల్ కమిషనర్‌గా జైత్‌రామ్

జిన్నారం, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): గడ్డపోతారం నూతన మున్సిపాలిటీ కమిషనర్ జైత్‌రామ్ బాధ్యతలు స్వీకరించారు. నూతన మున్సిపాలిటీగా ఏర్పాటైన గడ్డపోతారానికి పూర్తిస్థాయి కమిషనర్‌గా మున్సిపల్ ప్రధాన కార్యాలయం నుంచి వచ్చిన జైత్‌రామ్ గురువారం బాధ్యతలు చేపట్టారు. నూతన కమిషనర్‌కు మాజీ సర్పంచ్ ప్రకాశంచారి, మున్సిపల్ సిబ్బంది సన్మానించి, స్వాగతం పలికారు.

బాస్కెట్ బాల్ క్రీడల్లో ద్వితీయస్థానం

జిన్నారం, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): ఇంటర్ స్కూల్ బాస్కెట్ బాల్ టోర్నమెంట్‌లో జిన్నారం ఎస్టీ గురుకుల విద్యార్థుల జట్టు ద్వితీయస్థానంలో నిలిచింది. స్పర్ధ సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్, శివారు ప్రాంతాల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు బాస్కెట్ బాల్ క్రీడా పోటీలను నిర్వహించారు. గురువారం జరిగిన ఫైనల్‌లో జిన్నారం జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. గెలుపొందిన విద్యార్థులను ప్రిన్సిపాల్ వెంకటనారాయణ అభినందించారు.

బస్తీ సమస్యల పరిష్కారానికి కృషి

ఐడీఏబొల్లారం, జనవరి 30 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలో సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని మాజీ జడ్పీటీసీ సభ్యుడు బాల్‌రెడ్డి అన్నారు. గురువారం ఐడీఏబొల్లారం పురపట్టణ పరిధి శ్రీరామ్‌నగర్ కాలనీలో పర్యటించి, సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

'విధుల్లోకి తీసుకోవాలి'

నారాయణఖేడ్, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): ఖేడ్ మండలం వెంకటాపూర్‌లో అంగన్‌వాడీ భవనం పైకప్పు పెచ్చులూడి పిల్లలు గాయపడడంతో, అందుకు బాధ్యులను చేస్తూ ఖేడ్ సీడీపీవో సుజాత, వెంకటాపూర్ అంగన్‌వాడీ టీచర్ అంబికను అధికారులు సస్పెండ్ చేయడం దారుణమని, వెంటనే వారిని విధుల్లోకి తీసుకోవాలని ఏఐటీయూసీ జిల్లా నాయకుడు చిరంజీవి, అంగన్‌వాడీ టీచర్ల యూనియన్ బాధ్యులు వీణాకుమారి, మంగళ, నవనీత, సుశీల, బాలమణి, అంజమ్మ, శశికళ, సునీత డిమాండ్ చేశారు. గురువారం సస్పెండైన అంబిక ఇంటికి వెళ్లి పరామర్శించారు.

కుష్ఠు నిర్మూలనకు కృషి చేయాలి

నారాయణఖేడ్: కుష్ఠు వ్యాధి నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని జిల్లా పొగాకు నియంత్రణ అధికారి విష్ణువర్ధన్‌రెడ్డి, నిజాంపేట వైద్యశాల వైద్యాధికారి సుశీల కోరారు. కుష్ఠువ్యాధి పక్షోత్సవాల్లో భాగంగా గురువారం నిజాంపేటలోని ప్రభుత్వ వైద్యశాల, ఉన్నత పాఠశాలల్లో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు.

పేదలకు అండగా ప్రభుత్వం

అల్లాదుర్గం, జనవరి 30 (ఆంధ్రజ్యోతి) : ప్రజలకు మౌలిక సదుపాలను కల్పిస్తూ, పేదలకు అండగా ఉంటూ వారి సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కొప్పుల శేషారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు రూ.16.75 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.

ఆరెకటిక సంఘం కమిటీ ఎన్నిక

చేగుంట, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): ఆరెకటిక సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని మండల అధ్యక్షుడు ఆగల్డిటి శ్రీనివాస్ పేర్కొన్నారు. చేగుంట మండల కేంద్రంలో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఆగల్డిటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా గోపికృష్ణ, ఉపాధ్యక్షుడిగా రాజేష్, కార్యవర్గసభులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

రోడ్ల నిర్మాణం, మరమ్మతులకు నిధులు: ఎమ్మెల్యే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నారాయణఖేడ్, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో పలు రోడ్ల నిర్మాణానికి, చెడిపోయిన రోడ్ల మరమ్మతులకు నిధులు మంజూరయ్యాయని ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి తెలిపారు. గురువారం నారాయణఖేడ్‌లోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి సీఆర్ఆర్ పథకం ద్వారా రూ.16 కోట్లు, రోడ్ల మరమ్మతులకు ఎంఆర్ఎం ద్వారా రూ.15 కోట్లు మంజూరయ్యాయన్నారు. త్వరలో మరో రూ.15 కోట్లు కూడా మంజూరు కానున్నాయన్నారు. గిరిజన తండాలు, గ్రామీణ ప్రాంతాలకు కొత్త రోడ్ల నిర్మాణం కోసం ఎస్‌డీఎఫ్ నిధుల కింద రూ.20 కోట్లు మంజూరయ్యాయన్నారు. తాగునీటి సమస్య నిర్మూలన కోసం బోర్లు, పైప్‌లైన్ల కోసం రూ.కోటిన్నర, మిషన్ భగీరథ పథకం మరమ్మతులకు మరో రూ.3 కోట్లు, విద్యుత్ లైన్ల బైఫరికేషన్ కోసం రూ.70 లక్షలు విడుదలయ్యాయన్నారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్, సేవాలాల్ సంఘం రాష్ట్ర నాయకులు రమేష్ చౌహాన్, యువజన కాంగ్రెస్ నాయకులు వినోద్‌పాటిల్, మాజీ ఎంపీటీసీ దత్తుగౌడ్ పాల్గొన్నారు. అలాగే ఖేడ్ ఆర్టీసీ డిపోకు త్వరలో 14 కొత్త బస్సులు రానున్నాయని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. ఖేడ్ డిపోలో గురువారం నిర్వహించిన జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల ముగింపులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిర్గాపూర్ ఎంఈవో శ్రీనివాస్, అసిస్టెంట్ మేనేజర్ నర్సింలు, మెకానికల్ తదితరులు పాల్గొన్నారు.

రైల్వే గేటు మూసివేస్తే సహించం: రైతులు



గేటు మూసి వేయొద్దని రైల్వే అధికారులను కోరుతున్న నాగిరెడ్డిపల్లి గ్రామ రైతులు

కోహీర్, జనవరి 30 (ఆంధ్రజ్యోతి) : కోహీర్ మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామ శివారులో గల 20 నెంబరు రైల్వే గేట్ మూసివేస్తే రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని కోహీర్ మండలం నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సాయిలు, మాజీ సర్పంచ్ అంజయ్య, నాయకులు దశరథ్ శ్రీనివాస్‌తో పాటు పలువురు రైతులు రైల్వే అధికారులకు, జహీరాబాద్ ఆర్డీవో రాంరెడ్డికి విన్నవించారు. నాగిరెడ్డిపల్లి గ్రామ శివారులోని 20 నంబరు రైల్వే గేటును మూసివేసి అండర్ బ్రిడ్జి నిర్మిస్తామని రైల్వే అధికారులు ఇటీవల రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో జహీరాబాద్ ఆర్డీవో రాంరెడ్డి, కోహీర్ మండల డిప్యూటీ తహసీల్దార్ వరప్రసాద్, గిర్ధవార్ సత్యనారాయణ గురువారం నాగిరెడ్డిపల్లిలోని రైల్వే గేటు వద్దకు వెళ్లి గ్రామస్థులతో, పరిసర రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన చాలా మంది రైతులు తమ భూములు రైల్వే గేటుకు అవతలి వైపు ఉండడమే కాకుండా బిలాల్‌పూర్, పైడిగుమ్మల్ మర్పల్లి, భూచన్‌పల్లి, మరో రెండు తండాలకు వెళ్లేందుకు అనుకూలంగా ఉన్న మార్గం మధ్యన అండర్ బ్రిడ్జి నిర్మిస్తే రాకపోకలకు తీవ్రంగా ఇబ్బందులు ఎదురవుతయన్నారు. రైతుల, ప్రజల అవసరాలను దృష్టిలో రైల్వే గేటును ఏర్పాటు చేయరాదాన్ని తేల్చి చెప్పారు.

విద్యార్థి భవిష్యత్‌ను మార్చేది పదో తరగతే



మాట్లాడుతున్న జిల్లా విద్యాధికారి రాధాకిషన్

అల్లాదుర్గం, జనవరి 30 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థి భవిష్యత్‌ను మార్చేది పదో తరగతేనని, ప్రతీ విద్యార్థి ఉత్తమ ఫలితాలను సాధించేలా శ్రమించాలని జిల్లా విద్యాధికారి రాధాకిషన్ అన్నారు. గురువారం అల్లాదుర్గం మండలంలోని ముస్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉత్తమ ఫలితాలపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వార్షిక పరీక్షల్లో ప్రతీ విద్యార్థి ఏకాగ్రతతో చదివితే ఉత్తమ ఫలితాలు సాధించొచ్చని సూచించారు. అనంతరం ఎస్ఐ ప్రవీణ్‌రెడ్డి మాట్లాడుతూ విద్యపై దృష్టిసారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో ధనుంజయగౌడ్, ప్రధానోపాధ్యాయులు రమేష్, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు జనార్ధన్ పాల్గొన్నారు.

పుష్కర బ్రహ్మోత్సవాలకు ఆలయం ముస్తాబు



వేంకటేశ్వరాలయం

రామాయంపేట, జనవరి 30 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని వేంకటేశ్వర ఆలయం పుష్కర బ్రహ్మోత్సవాలకు ముస్తాబైంది. మునుపెన్నడూ లేనివిధంగా కమిటీ భక్తుల కోసం భారీ ఏర్పాట్లు చేపట్టింది. గురువారం నుంచి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. శుక్రవారం జరిగే కళ్యాణోత్సవానికి త్రిదండి చినజీయర్ స్వామి రానున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, రాజకీయ ప్రముఖులు, జిల్లా ఉన్నతాధికారులు రానున్నందున బుధవారం కమిటీ ప్రత్యేక సమావేశమైంది. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కమిటీ నిర్ణయించింది.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

● అదనపు ఎస్పీ సంజీవరావు

జహీరాబాద్, జనవరి 30 (ఆంధ్రజ్యోతి) : వైద్య శిబిరాలను ప్రజలు, ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని సంగారెడ్డి అదనపు ఎస్పీ సంజీవరావు పేర్కొన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా గురువారం జహీరాబాద్ డివిజన్ పోలీసుశాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని పీవీఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాప్రయోజనాల దృష్ట్యా ఏర్పాటుచేస్తున్న వైద్య శిబిరాలతో ఉపయోగం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి, సీఐలు శివలింగం, హన్మంతు, ఎస్ఐలు కాశీనాథ్, ప్రసాదరావు, రాజశేఖర్ పాల్గొన్నారు.

మహాత్మాగాంధీ సిద్ధాంతాలు స్ఫూర్తిదాయకం: ఎస్పీ

మెదక్ అర్బన్, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): సత్యం, అహింస సిద్ధాంతాలు అనే శాంతి మంత్రంతో దేశానికి స్వాతంత్ర్య ఫలాలు అందించిన మహాత్మాగాంధీ సిద్ధాంతాలు మనకు ఎంతో స్ఫూర్తిదాయకమని ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. గాంధీ వర్ధంతి, అమరుల దినోత్సవాన్ని పుస్కరించుకొని గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం గాంధీ చిత్రపటానికి ఆయన పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ మహేందర్, ఏఆర్ డీఎస్పీ రంగనాయక్ పాల్గొన్నారు. అలాగే మెదక్ కలెక్టరేట్‌లో గురువారం అమరవీరుల స్మారక దినోత్సవాన్ని నిర్వహించారు. అదనపు కలెక్టర్ నగేష్ జిల్లా అధికారులతో కలిసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో భుజంగరావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధికి నిధులు అడిగితే బయటకు పంపుతారా?: కార్పొరేటర్



కార్పొరేటర్ సింధును బయటకు తీసుకెళ్తున్న పోలీసులు

రామచంద్రాపురం టౌన్ జనవరి 30 (ఆంధ్రజ్యోతి) : డివిజన్‌లో అభివృద్ధి చేయడానికి నిధులు అడిగితే పోలీసులతో బయటకు వెళ్లగొట్టారని కార్పొరేటర్ సింధూఆదర్శరెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్ జీహెచ్ఎంసీ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. భారతీనగర్ డివిజన్‌లో గతంలో మొదలుపెట్టి పనులు మధ్యలోనే ఆగాయని నిధులు అడిగామని వివరించారు. జీహెచ్ఎంసీ వార్షిక బడ్జెట్‌లో నిధుల కేటాయింపు విషయంలో తీవ్రమైన అన్యాయం చేశారని, ప్లకార్డులు పట్టుకుని నిరసన తెలిపితే పోలీసులతో బయటకు పంపించడం అన్యాయమన్నారు.

టీచర్లు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి: డీఈవో

సంగారెడ్డి అర్బన్, జనవరి 30 (ఆంధ్రజ్యోతి) : కెరీర్ కౌన్సిలింగ్ గైడెన్స్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని డీఈవో వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులకు సూచించారు. సంగారెడ్డిలోని బీసీ స్టడీ సర్కిల్‌లో కెరీర్ గైడెన్స్‌పై జిల్లాలోని ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణ కేంద్రాన్ని ఆయన గురువారం సందర్శించి మాట్లాడారు. రిసోర్స్ పర్సన్స్ చెప్పిన అంశాలను చక్కగా విని విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీఈబీ సెక్రటరీ లింబాజీ, జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్వత్ సదస్సును విజయవంతం చేయండి

సంగారెడ్డి రూరల్, జనవరి 30 (ఆంధ్రజ్యోతి) : విద్యారంగంలో నూతన పరిజ్ఞానంతో విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకునేలా విద్వత్ సదస్సును నిర్వహిస్తున్నామని విద్వత్ పరిషత్ ప్రముఖ్ ఆంజనేయులు తెలిపారు. సంగారెడ్డి మండలం కులబ్‌గూర్ గ్రామ సమీపంలోని సరస్వతీ విద్యామందిర్ పాఠశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విద్వత్ సదస్సు సంగారెడ్డి మండలం పోతిరెడ్డిపల్లి గ్రామ చౌరస్తాలోని పీఎస్ఆర్ గార్డెన్‌లో ఫిబ్రవరి 1న సాయంత్రం 5.30 గంటలకు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. విద్వత్ పరిషత్ కార్యదర్శి పెంటారెడ్డి, సరస్వతి విద్యాపీఠం శిక్షణ విభాగ్ ప్రముఖ్ వెంకటరాంరెడ్డి పాల్గొన్నారు.

'డ్రిప్ సౌకర్యాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి'

జహీరాబాద్, జనవరి 30 (ఆంధ్రజ్యోతి) : రైతుల ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం అందజేస్తున్న డ్రిప్ (బిందుసేద్యం) సౌకర్యాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉద్యాన, సెరీకల్చర్ అధికారి సోమేశ్వరరావు పేర్కొన్నారు. జహీరాబాద్ పట్టణంలోని రంజోల్ గ్రామంలో రైతులు డ్రిప్ విధానంతో సాగుచేస్తున్న పంట పొలాలను గురువారం పరిశీలించి మాట్లాడారు.

పోచమ్మ ఆలయ ప్రతిష్ఠాపన

పెద్దశంకరంపేట, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన పెద్దశంకరంపేటలోని ప్రియాంక కాలనీలో నూతనంగా నిర్మించిన పోచమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం గురువారం ఘనంగా ప్రారంభించారు. ఉదయం వేద బ్రాహ్మణులచే గణపతిపూజ, పుణ్యాహవచనం, అఖండ దీపారాధన, నవగ్రహ పూజ, హోమం, తదితర పూజలు నిర్వహించారు.

'నీటిని విడుదల చేయాలి'

తూప్రాన్, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): తూప్రాన్ మండలం గుండా ప్రవహించే హల్దీవాగులోని నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని రైతులు కోరారు. గురువారం తూప్రాన్ మండలం యావాపూర్, కిష్టాపూర్ గ్రామాలకు చెందిన రైతులు మాజీ ఎంపీటీసీ యంజాల స్వామి ఆధ్వర్యంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డిని కలిసి విన్నవించారు.

పారిశుధ్య కార్మికురాలు మృతి

శివ్వంపేట, జనవరి 30 (ఆంధ్రజ్యోతి) : అనారోగ్యంతో పారిశుధ్య కార్మికురాలు గురువారం మృతిచెందింది. శివ్వంపేట గ్రామానికి చెందిన బొరంపేట ముత్తవ్వ(60) సుమారు పదేళ్లుగా మేజర్ గ్రామపంచాయతీ శివ్వంపేటలో పారిశుధ్య కార్మికురాలిగా పనిచేస్తోంది. అయితే కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతిచెందింది. అంత్యక్రియలకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు నవీన్‌గుప్తా రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు.

పాపన్నపేట ఉన్నత పాఠశాలలో కలెక్టర్ తనిఖీ

పాపన్నపేట, జనవరి 30 (ఆంధ్రజ్యోతి) : ప్రతిఒక్కరూ ఎన్నికల నియమావళిని పాటించాలని మెదక్ కలెక్టర్ రాహుల్‌రాజ్ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం పాపన్నపేట ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ శాసనమండలి, పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల సంబంధించి ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన సందర్భంగా పాపన్నపేటలో రెండు గదులను ఎంపిక చేశారు. కాగా ఆ పోలింగ్ బూత్‌లను ఆయన పరిశీలించారు. ఒకటి పట్టభద్రుల ఎమ్మెల్సీ, మరొకటి ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ కోసం ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఎవరైనా ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే మండల కేంద్రమైన పాపన్నపేట ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదో తరగతి ప్రత్యేక తరగతులను కలెక్టర్ పరిశీలించి మాట్లాడారు. ఉన్నత పాఠశాలలో ప్రత్యేక తరగతులు బాగా నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులను భౌతికశాస్త్రానికి సంబంధించిన ప్రశ్నలను అడిగి జవాబులను రాబట్టారు. విద్యార్థులు సంతృప్తికరమైన జవాబులు ఇవ్వడంతో ఆయన హర్షం వ్యక్తం చేశారు. పాపన్నపేట ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల బోధన తీరును పరిశీలించి అభినందించారు. ఆయన వెంట పాపన్నపేట తహసీల్దార్ సతీష్, ప్రధానోపాధ్యాయులు మహేష్, ఉపాధ్యాయులు తదితరులున్నారు.



పాపన్నపేట ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

అందోలు-జోగిపేట రోడ్డుకు మహర్దశ

5వ పేజీ తరువాయి

మట్టి రోడ్డును ఏర్పాటు చేస్తామని ఆర్అండ్ బీ అధికారులు తెలిపారు. ఆపక్కన, 5 అడుగు వెడల్పుతో మురుగు కాల్వను ఏర్పాటు చేస్తున్నారు. డివైడర్ల మధ్యలో బటర్‌ఫ్లై లైట్లను బిగించనున్నారు. దీంతో సంగుపేట శివారు నుంచి అన్నాసాగర్ వరకు రోడ్డంతా విస్తరణ పూర్తయితే విద్యుత్ లైట్ల వెలుగులో శోభాయమానంగా మారి కొత్త రూపు సంతరించుకోనున్నది. ఈరోడ్డు విస్తరణతో రోడ్డు ప్రమాదాలు కూడా తగ్గుతాయనడంలో సందేహం లేదు. ఏదేమైనా ఎన్నాళ్ళుగానో ప్రజలు ఎదురు చూస్తున్న అందోలు-జోగిపేట రోడ్డు విస్తరణ జరిగి పట్టణానికి కొత్త శోభను సమకూర్చనున్నదనడంలో సందేహం లేదు.

తెల్లాపూర్‌లో 42.5 శాతం పన్నుల వసూలు

రామచంద్రాపురం, జనవరి 30 (ఆంధ్రజ్యోతి) : తెల్లాపూర్ మున్సిపాలిటీలో 2024-2025 ఆర్థిక సంవత్సరానికి 42.5 శాతం పన్నులు వసూలు చేసినట్టు కమిషనర్ సంగారెడ్డి, రెవెన్యూ అధికారి వెంకటరామయ్యలు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. మొత్తం 25.21 కోట్లు పన్నులు వసూలు చేయాల్సి ఉండగా... ఇప్పటివరకు రూ.11 కోట్లు వసూలు చేశామన్నారు. రూ.25.21 కోట్లలో రూ.19 కోట్లు పన్నులు ఉండగా, రూ.4.15 కోట్లు బకాయిలు ఉన్నాయని చెప్పారు. జరిమానాలతో కలిసి మొత్తం రూ.25.21 కోట్లు వసూలు చేయాల్సి ఉందని కమిషనర్ వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరం చివరి కల్లా వందశాతం పన్నులు వసూలు చేస్తామని కమిషనర్ పేర్కొన్నారు. డబుల్ బెడ్‌రూంలలో కూడా అసైన్‌మెంట్ చేసి పన్నుల డిమాండ్లను పంపామన్నారు.

'రైతులందరి పత్తి కొనుగోలు చేస్తాం'

రాయికోడ్, జనవరి 30 (ఆంధ్రజ్యోతి) : రైతులు పండించిన పత్తిని రాష్ట్ర ప్రభుత్వం సీసీఐ ద్వారా కొనుగోలు చేస్తుందని రాయికోడ్, మునిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని పత్తి మిల్లులను ఆయన సందర్శించి మాట్లాడారు. ఫిబ్రవరి 4,5 తేదీల్లో సీసీఐ కొనుగోలు కేంద్రాలకు రైతులు తమ పత్తిని తరలించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్‌కుమార్, మిల్లు యజమాని బాబుమియా, రైతులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

సదాశివపేట, జనవరి 30 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని అయ్యప్పస్వామి మందిరం సమీపంలో 35 ఏళ్ల వయసున్న గుర్తు తెలియని ఓ వ్యక్తి కిందపడి ఉన్నాడు. ఈ విషయాన్ని గమనించిన వ్యాపారి ఓంప్రకాష్ 108 అంబులెన్స్ సమాచారం అందించాడు. ఘటనా స్థలానికి చేరుకున్న అంబులెన్స్ సిబ్బంది పరిశీలించి అప్పటికే మృతిచెందాడని నిర్ధారించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్టు సీఐ మహేష్‌కుమార్ గౌడ్ తెలిపారు.

జీవితంపై విరక్తి చెంది యువకుడి ఆత్మహత్య



నరేష్(ఫైల్)

గుమ్మడిదల, జనవరి 30 (ఆంధ్రజ్యోతి) : జీవితం మీద విరక్తిచెందిన ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గుమ్మడిదల గ్రామానికి చెందిన బెజగం, రమేష్ దంపతుల కుమారుడు నరేష్(28) ఉన్నత చదువులు చదివి తండ్రికి కిరాణా దుకాణంలో సహకారం అందిస్తున్నాడు. గురువారం ఉదయం 11 గంటల ప్రాంతంలో నరేష్ బెడ్‌రూంలోకి వెళ్లి ఉరేసుకున్నాడు. గమనించిన కుటుంబీకులు వెంటనే నర్సాపూర్ ఆస్పత్రికి తరలించగా.. పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. అయితే తన కుమారుడి మానసిక స్థితి కొంత బాగాలేదని, ఈ మధ్యకాలంలోనే ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించినట్లు తెలిపారు. తండ్రి రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేశ్వర్‌రెడ్డి తెలిపారు.

ఆడపిల్లలను రక్షిద్దాం: సంతోషి

రామాయంపేట, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): ఆడపిల్లలను రక్షించే బాధ్యత సమాజంలోని మన అందరిపై ఉందని మహిళా సాధికారిక జిల్లా మిషన్ కోఆర్డినేటర్ సంతోషి అన్నారు. రామాయంపేట మండల పరిధి ధర్మారం పీహెచ్‌సీలో గురువారం భేటీ బచావో, బేటి పడావో దశాబ్ది ఉత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా మొక్కలు నాటి ఆశ, ఏఎన్ఎంలతో ర్యాలీ నిర్వహించారు. దీనిలో మండల వైద్యాధికారిని హరిప్రియ ఆసుపత్రి సిబ్బంది పాలుపంచుకున్నారు.

గ్రామస్థాయి నుంచి ప్రజారాజ్యం పార్టీ పోటీ

● రాష్ట్ర అధ్యక్షుడు జిలకర రవికుమార్

చిన్నశంకరంపేట, జనవరి 30 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణలో గ్రామస్థాయి నుంచి టీఎస్ ప్రజారాజ్యం పార్టీ పోటీ చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జిలకర రవికుమార్ అన్నారు. గురువారం చిన్నశంకరంపేటలో పార్టీ కార్యకర్తలతో నిర్వహించి సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలను స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడించడమే ప్రజారాజ్యం పార్టీ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో కర్ణాకర్, ఉదయ్‌కుమార్, శ్యామ్ ఇమాన్యుల్, సామ్యూల్, సత్యం, రాజ్, దేవయ్య, తదితరులు పాల్గొన్నారు.

తలకిందులుగా జెండా.. పట్టించుకునేవారేరీ?



జాతీయ జెండాను దించుతున్న దృశ్యం

చిన్నశంకరంపేట, జనవరి 30 (ఆంధ్రజ్యోతి) : చిన్నశంకరంపేట మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద 26న గణతంత్ర వేడుకల సందర్భంగా రాజకీయ నాయకులు జాతీయ జెండాను తలకిందులుగా ఎగురవేయడంతో జెండాకు అవమానం జరిగింది. అయితే దానిని తీయకపోవడంతో స్థానికులు చూసి తహసీల్దార్ మన్నన్‌కు సమాచారం అందించారు. తహసీల్దార్ ఆదేశాల మేరకు జాతీయ జెండాను స్థానికులు గురువారం తొలగించారు.

శిఖం భూమి కబ్జాపై ఆర్డీవోకు ఫిర్యాదు

తూప్రాన్, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): తూప్రాన్ మండలం యావాపూర్ శివారులోని సూర్ణమ్మకుంట శిఖం భూమి కబ్జాకు గురైనట్లు గ్రామస్థులు పేర్కొన్నారు. గురువారం ఈ విషయమై మాజీ ఎంపీటీసీ యంజాల స్వామి ఆధ్వర్యంలో గ్రామస్థులు ఆర్డీవో జయచంద్రారెడ్డికి ఫిర్యాదు చేశారు. గ్రామశివారులో సర్వే నంబరు 195లో గల కుంటకు సంబంధించి 8.17 ఎకరాల శిఖం భూమి ఉన్నది. ఇందులో సుమారు 4 ఎకరాలను కబ్జాచేశారని, సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలని కోరారు.